



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

మంగళవారం 6 మే 2025 పేజీలు 8


పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు..

# చేయిపట్టి నడిపించండి

- యువత, మహిళలకు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై అవగాహన కల్పించండి
- ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త దార్శనికతకు అనుగుణంగా అడుగులేయండి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ
- ఎంఎస్ఎంఈ థీమ్ స్టాల్‌ను ప్రారంభించిన కలెక్టర్



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మే 5, మేజర్ న్యూస్ :** స్వర్ణాంధ్ర ఏ 2047 దార్శనికతకు అనుగుణంగా, ప్రతి కుటుంబం నుంచి ఒకరు పారిశ్రామికవేత్తగా ఎదగాలనే ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చేలా ముఖ్యంగా యువత, మహిళలకు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై పెద్దఎత్తున అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) సందర్భంగా జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు ఎంఎస్ఎంఈ థీమ్ స్టాల్‌ను ఏర్పాటు చేశారు. కలెక్టర్ లక్ష్మీశ స్టాల్‌ను ప్రారంభించి, స్టాల్ ద్వారా ప్రజలకు అందించాల్సిన సేవలపై దిశానిర్దేశం చేశారు. పారిశ్రామికరంగానికి సంబంధించిన పథకాలు,

మిగతా 2లో

ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు...

# అప్రమత్తంగా ఉంటున్నాం..

సీఎంకు తెలిపిన కృష్ణా కలెక్టర్ డీకే బాలాజీ



కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అప్రమత్తంగా ఉంటున్నామని, ఆదివారం జిల్లా వ్యాప్తంగా 648 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదయిందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం రాష్ట్ర ముఖ్యమంత్రి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆదివారం కురిసిన వర్షాలకు పంట నష్టం తదితర వివరాలపై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు ముఖ్యంగా వర్షాలు, పిడుగులు పడే అవకాశం ఉందని ముందుగానే అందరికీ విపత్తు నిర్వహణ సంస్థ నుండి సందేశాలు పంపిస్తున్నామన్నారు. పిడుగు పడటం వలన ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకుండా మానవతా దృక్పథంతో ముందస్తు జాగ్రత్త చర్యలు

మిగతా 2లో



పారదర్శక విచారణతో..

# అర్జీలను పరిష్కరించండి

జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌కు మొత్తం 117 అర్జీలు

కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

# గంగిరెద్దుల దిబ్బ డ్రైయిన్ దగ్గర రక్షణ చర్యలు తీసుకుంటాం



**మణికంఠ కుటుంబానికి రూ. లక్ష నగదు అందజేత**

**ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మరింత సహాయం అందచేస్తాం**

**ఎమ్మెల్యే గద్దె రామమోహన్**

**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** తూర్పు నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్ గంగిరెద్దుల దిబ్బ వద్ద మురుగునీటి కాలువకు రక్షణ చర్యలు తీసుకుంటామని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన హామీ ఇచ్చారు. నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్ గంగిరెద్దుల దిబ్బ సమీపంలో ఆడుకుంటూ వెళ్ళి మురుగునీటి కాలువలో పడి ఆదివారం మృతి చెందిన మణికంఠ కుటుంబ సభ్యులను సోమవారం ఉదయం ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పరామర్శించారు. గుణదలలోని శ్మాశానవాటికలో మణికంఠ మృతదేహానికి ఎమ్మెల్యే గద్దె రామమోహన్ నివాళులర్పించారు. బాలుడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఆదివారం రాత్రి తన సొంత నిధుల నుంచి రూ.50వేలు అందజేయడం జరిగింది. సోమవారంనాడు రెవెన్యూ అధికారుల తరపున తూర్పు తహసీల్దారు, శాసనసభ్యులు గద్దె రామమోహన్ కలిసి కుటుంబానికి మరో రూ.50 వేలు అందజేశారు. మొత్తం మణికంఠ కుటుంబానికి లక్ష రూపాయల నగదును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ గంగిరెద్దుల దిబ్బ దగ్గర మురుగునీటి కాలువలో పడి మణికంఠ మృతి చెందడం బాధాకరమైన విషయమని విచారం వ్యక్తం చేశారు. డ్రైయిన్ దగ్గర ఇకపై ఇలాంటి ప్రమాదాలు జరగకుండా పూర్తి స్థాయిలో రక్షణ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మణికంఠ కుటుంబానికి ప్రస్తుతం నష్ట పరిహారంగా రూ.లక్ష రూపాయలను అందజేయడం జరిగిందని తెలిపారు. ఇదే కాకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మణికంఠ తల్లిదండ్రులకు మరింత ఆర్థిక సహాయం అందించేందుకు ప్రయత్నిస్తానని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తెలిపారు. వర్షాలు వచ్చినప్పుడు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని గద్దె రామమోహన్ సూచించారు. ఈ కార్యక్రమములో తాడి బాబూరావు, గుత్తికొండ కృష్ణ మోహన్, గుణమాల రాజశేఖర్, పాశం కృష్ణ బాబు, శంకర్ తదితరులు ఉన్నారు.

# విజయవాడలో అప్రిలియా టువోనో 457 విడుదల







**విజయవాడ మేజర్ న్యూస్ :** కొత్త అప్రిలియా టువోనో మార్కెట్లోకి వచ్చింది. వెస్పా, అప్రిలియా కోసం కేంద్రంగా వెలుగొందుతున్న విజయవాడలోని ఇన్నోవియా మోటార్స్ వద్ద, విజయవాడ మార్కెట్ కోసం అప్రిలియా టువోనో 457 ను అందుబాటులోకి వచ్చింది. నోయేల్‌లో రూపొందించబడిన మోడల్ అయిన ఆర్ఎస్457తో తమ వినోద కోరికను అర్థం చేసుకోవడంతో పాటుగా అందుకు అనుగుణంగా వాహనం తీర్చిదిద్దిన అప్రిలియా నైపుణ్యానికి యువ మోటర్‌సైకిలిస్టులు ఇప్పటికే తమ ప్రశంసలను కురిపిస్తున్నారు. వాహన ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ రావు, పియాజియో వెహికల్స్ రీజినల్ మేనేజర్ ఎం. క్రాంతి కుమార్, ఇన్నోవియా మోటర్స్ ఎండిఎం. భాస్కర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు..

## సామ్‌సంగ్ నుంచి ప్రీమియం ఏఐ ఇంటిగ్రేటెడ్ క్యూఎల్ఈడి టివి సిరీస్, క్రిస్టల్ క్లియర్ 4కె యుహెచ్డి టీవీలు




**విజయవాడ మే 5, మేజర్ న్యూస్ :** భారతదేశంలోని అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, ఈ నెల 1 నుండి అమెజాన్, ఫ్లిప్ కార్ట్, సామ్‌సంగ్ డాట్ కాంలలో అందుబాటులో ఉన్న దాని కొత్త శ్రేణి ఏఐ ఆధారిత క్యూఎల్ఈడి టివి, క్రిస్టల్ క్లియర్ 4కె యుహెచ్డి టీవీలను అందుబాటులో ఉంచినట్లు ప్రకటించింది. అత్యుత్తమ గృహ వినోద అనుభవాన్ని అందించడానికి రూపొందించబడిన కొత్త శ్రేణిలో క్యూఎల్ఈడి సిరీస్ – క్యూఈఎఫ్1, అత్యాధునిక ఏఐ సాంకేతికతతో అమర్చబడి ఉంటుంది. క్లియర్ 4కె యుహెచ్ డి టివి సిరీస్ – యుఈ81, యుఈ84, యుఈ86 ఉన్నాయి. అద్భుతమైన స్పష్టత, రంగు, సూక్ష్మ అంశాలను అందించడానికి రూపొందించబడింది. ఇది అద్భుతమైన రంగు ఖచ్చితత్వం, మన్నికను అందిస్తుంది.

## బొబ్బా శ్రీనివాసరావుకు కన్నీటి వీడ్కోలు



**గన్నవరం, మే 5, మేజర్ న్యూస్ :** టి. జి. వి. ఎస్. గన్నవరం ఎంప్లాయిస్ కల్చరల్ అసోసియేషన్ కార్యదర్శి బొబ్బా శ్రీనివాసరావు భౌతిక కాయానికి సోమవారం గన్నవరం సొసైటీ పేటలో అంతిమయాత్ర జరిగింది. సొసైటీ పేటలోని స్వగృహంలో సందర్శనార్థం శ్రీనివాసరావు భౌతికకాయాన్ని ఉంచారు. విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, ఆర్థిక విశ్లేషకులు గన్నె వెంకట్రావు, సామాజిక సేవకులు డాక్టర్ మద్దుకూరి విజయ్ కుమార్, రిటైర్డ్ డి. ఇ.యెలినేని శ్రీనివాసరావు,ఇతర గ్రామ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, సీనియర్ సిటిజన్లు, లెక్చరర్లు, పట్టణ ప్రముఖులు, టి. జి. వి. ఎస్ ఎంప్లాయిస్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు బొబ్బా శ్రీనివాసరావు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసినివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అంతిమయాత్రలో అధిక సంఖ్యలో జనాలు పాల్గొని శ్రీనివాసరావుకు కడసారి వీడ్కోలు పలికారు. గన్నవరం స్మశాన వాటికలో ఆయన భౌతిక కాయానికి అంతిమక్రియలు జరిగాయి.

# భారత క్రీడా ఏఐ విప్లవానికి శక్తివంతమైన వేదిక ఫాంటసీ స్పోర్ట్స్







**విజయవాడ, మే 5, మేజర్ న్యూస్ :** భారతదేశం గ్లోబల్ ఏఐ హబ్‌గా మారాలనే దృష్టితో, కొలంబియా విశ్వవిద్యాలయంలో కంప్యూటింగ్ & ఏఐ వైస్-డీన్ ప్రొఫెసర్ విశాల్ మిశ్రా, వేవ్స్ 2025 సమ్మిట్‌లో "ఫాంటసీ స్పోర్ట్స్ యాజ్ ఎ క్యాటలిస్ట్ ఫర్ ఇండియాస్ ఏఐ రివల్యూషన్ ఇన్ స్పోర్ట్స్" అనే వైట్ పేపర్‌ను ఆవిష్కరించారు. ఎఫ్ఐఎఫ్ యస్ స్పోర్ట్స్ డేటా గేమ్‌థాన్ సలహాదారుగా ఆయన వ్యవహరిస్తున్నారు. కాగా, ఫాంటసీ స్పోర్ట్స్ ద్వారా ఏఐ ఆవిష్కరణలను ప్రోత్సహించడంపై ఈ పేపర్ దృష్టి సారించింది. ఈ వైట్ పేపర్, గూగుల్ క్లౌడ్, డ్రీమ్ 11 సహకారంతో నిర్వహించిన ఎఫ్ఐఎఫ్ యస్ స్పోర్ట్స్ డేటా గేమ్‌థాన్ అనే జాతీయ స్థాయి క్రీడా ఏఐ సవాలు విశ్లేషణల ఆధారంగా రూపొందించబడింది. వాస్తవ క్రీడా డేటాను ఆధారంగా చేసుకుని ఏఐ / ఎంఎల్ మోడళ్ల రూపకల్పనలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు, అలాగే డెయిలీ ఫాంటసీ స్పోర్ట్స్ ఫార్మాట్‌లో పోటీ చేసేందుకు భారతదేశంలోని ప్రముఖ సాంకేతిక విద్యాసంస్థలకు ఈ ఛాలెంజ్ అవకాశం కల్పించింది.

**వైట్ పేపర్ ముఖ్యాంశాలు:** ఈ వైట్ పేపర్‌లో... ఇండియా ఏఐ మిషన్‌లో భాగంగా క్రీడలను ఒక ముఖ్యమైన రంగంగా తీసుకోవాలని కోరారు. ఫాంటసీ స్పోర్ట్స్ ద్వారా ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) టెక్నాలజీని అందరికీ అందుబాటులోకి తేవచ్చని చెప్పారు. గేమ్‌థాన్ లాంటి కార్యక్రమాల ద్వారా క్రీడలతో పాటు ఇతర రంగాల్లో కూడా దేశీయ ఏఐ పరిష్కారా లను కనుక్కోవచ్చని వివరించారు. ఫాంటసీ స్పోర్ట్స్‌కి విస్తృత ప్రజాదరణ ఉండ టంతో, డేటా ఆధారంగా పనిచేసే ఈ రంగం భారత యువతలో ఉన్న సాంకేతిక ప్రతిభను వెలికి తీసే అవకాశం కల్పిస్తుంది.

ఇది క్రీడల ను గ్రామీణ స్థాయిలో జరు గుతున్న నవీన ఆలోచనలతో కలపడానికి సహాయపడుతుంది. ఈ సందర్భంగా ప్రొఫె సర్ విశాల్ మిశ్రా మాట్లాడుతూ... "ఫాంటసీ స్పోర్ట్స్ కేవలం వినోదం మాత్ర మే కాదు. ఇవి భారతదేశంలో ఏఐ అభివృద్ధికి అనువైన, అందరికీ అందుబాటులో ఉండే శక్తివంతమైన వేదిక. క్రీడలను డేటా సైన్స్ ప్లేగ్రౌండ్‌గా మార్చడం ద్వారా, మేము తదుపరి తరం ఏఐ నైపుణ్యాన్ని పెంపొందించవచ్చు. అదే సమయంలో క్రీడాకారుల ప్రదర్శన, ప్రేక్షకుల భాగస్వామ్యం, వ్యూహాత్మక నిర్ణయాల్లో వాస్తవ జీవితానికి అన్వయించే అప్లికేషన్లను కూడా అభివృద్ధి చేయవచ్చు. ఎఫ్ఐఎఫ్ యస్ స్పోర్ట్స్ డేటా గేమ్‌థాన్... ఇండియా ఏఐ అప్లికేషన్ డెవలప్‌మెంట్ లక్ష్యాలు, భవిష్యత్తు నైపుణ్య లక్ష్యాలకు మద్దతు అందించడమే కాకుండా, ఎలైట్ టీంలకే పరిమితమైన ఏఐ ఆధారిత ఇన్నోవేషన్‌ను అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చే సామర్థ్యం ఫాంటసీ స్పోర్ట్స్ వేదికలకు ఉందని కూడా నిరూపించింది." అని పేర్కొన్నారు.

**ఈ వైట్ పేపర్‌లో కొన్ని ముఖ్యమైన విధాన సిఫారసుల గురించి ప్రస్తావించారు. అవి...:**

- ఇండియా ఏఐ డేటాసెట్స్ ప్లాట్‌ఫామ్ క్రింద జాతీయ క్రీడా డేటా నిల్వ ఏర్పాటు చేయాలి.
- ఉన్నత విద్యా సంస్థల్లో క్రీడల సంబంధిత ఏఐ పాఠ్యాంశాలను అభివృద్ధి చేసి, వాటిని మరింత సమగ్రమైనవిగా మార్చాలి.
- ఇండియా ఏఐలో 'ఏఐ ఇన్ స్పోర్ట్స్' కోసం ప్రత్యేక ఇన్నోవేషన్ హబ్‌ను స్థాపించాలి.
- ఆవిష్కరణను ప్రోత్సహించేందుకు, వివిధ క్రీడల డేటా ఆధారిత పోటీలను నిర్వహించాలి.
- డైనమిక్ ఏఐ నమూనాల కోసం రియల్ టైమ్ డేటా మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలి.
- ఫాంటసీ స్పోర్ట్స్ ప్లాట్‌ఫామ్స్, విద్యాసంస్థలు, క్రీడా సంస్థల మధ్య పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యాలను ప్రోత్సహించాలి
- ఈ సిఫార్సులు, క్రీడల రంగంలో ఏఐ ఆధారిత అభివృద్ధిని వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషించనున్నాయి.

ఏఐ, క్రీడా శాస్త్రం,, గణిత శాస్త్రాల మధ్య క్రాస్-డిసిప్లినరీ పరిశోధనను ప్రోత్సహించాలి.

భారత్ 2025 నాటికి ఏఐ ద్వారా 500 బిలియన్ డాలర్ల జీడీపీ పెరుగుదల లక్ష్యాన్ని చేరుకోవాలని చూస్తున్న నేపథ్యంలో, ఈ వైట్ పేపర్ ఇండియా ఏఐ మిషన్లో క్రీడలను అధికారికంగా ఒక ముఖ్యమైన భాగంగా చేర్చాలని సూచిస్తుంది. ఫాంటసీ స్పోర్ట్స్ వంటి అందరికీ అందుబాటులో ఉన్న వేదికలు, అలాగే గేమ్‌థాన్ వంటి కార్యక్రమాలు.. దేశానికి క్రీడలు, సమాజం కోసం విప్లవాత్మక మార్పులు తీసుకురావడంలో సహాయపడే దృఢమైన, సమగ్ర ఏఐ వ్యవస్థను నిర్మించేందుకు అవకాశం కల్పిస్తాయి. ఈ విధంగా, క్రీడలు, ఏఐ, సమాజం మధ్య అనుసంధానం పెరిగి, దేశంలో సమగ్ర అభివృద్ధికి దోహదపడే అవకాశాలు ఉంటాయి.



## చల్లపల్లి శ్రీఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

**చల్లపల్లి, మేజర్ న్యూస్:** చల్లపల్లి శ్రీఆర్యవైశ్యసంఘం నూతన కార్యవర్గ (2025 - 27) ఎన్నిక జరిగింది. సంఘం 92వ వార్షికోత్సవం సందర్భంగా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అన్నవరపు పాండురంగారావు, ప్రధాన కార్యదర్శిగా వరదా హరిగోపాల్, కోశాధికారిగా వరదా రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా కొల్లిపర సాంబశివరావు, సహాయ కార్యదర్శిగా విస్సంశెట్టి మారుతీరామ్, కార్యవర్గ సభ్యులుగా తమ్మన సతీష్కుమార్, కొల్లిపర సురేంద్ర, కొల్లిపర నరేంద్ర, ఉడత్తు సురేష్, విస్సంశెట్టి హరీష్, జూపూడి కిరణ్, జల్లూరి ప్రసాద్, తమ్మన సాంబశివరావు, ఉరిమి మణికంఠ, కొల్లిపర రజనిలు ఎన్నికయ్యారు. ఆర్యవైశ్య సంఘ పెద్దలు కొల్లిపర మధు, నూజెళ్ల బాబు, ఉడత్తు శివరామకృష్ణవరప్రసాద్(బాబు), జూపూడి సాయిలు నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పాండురంగారావు మాట్లాడుతూ, పేద ఆర్యవైశ్యుల తోడ్పాటుకు ప్రతినెలా పెన్షన్ పథకం, ఉచిత బియ్యం పంపిణీ, ప్రతిభావంతులకు మెరిట్స్కాలర్షిప్ తదితర కార్యక్రమాలు కొనసాగిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సమాజహిత ఇతర కార్యక్రమాల్లో భాగస్వాములవుతామని తెలిపారు.

## ఉపాధి హామీ కార్మికుల బకాయిలు చెల్లించాలి



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ పథకం బకాయిలు చెల్లించాలని చల్లపల్లి మండల సీపీఎం కార్యదర్శి యద్దనపూడి మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం నేతలు సోమవారం చల్లపల్లి ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తంచేసి ఎంపీడీవో ఏ.వి.రమణకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ, ఉపాధి కార్మికుల బకాయిలు వెంటనే చెల్లించాలనీ, 100రోజులు పని కల్పించలేకపోతే నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి కొత్తగా జాబ్కార్డులు ఇవ్వాలనీ, పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలన్నారు. అన్ని గ్రామాల్లో మేట్ల వ్యవస్థను ఏర్పాటు చేయాలనీ, పారితోషికాన్ని రూ.5వేలకు పెంచి ఇవ్వాలని కోరారు. కార్మికులకు సంబంధించి అనేక సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యకాస అధ్యక్ష కార్యదర్శులు మేడేపల్లి వెంకటేశ్వరరావు, బందారు కోటేశ్వరరావు, సీఐటీయూ కార్యదర్శిమహమ్మద్ కరీముల్లా, గోళ్ల సాంబశివరావు, బళ్ల వెంకటేశ్వరరావు, బొందలపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చెట్ల నరికివేతపై చర్యలు తీసుకోండి



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** విచక్షణారహితంగా, అనుమతులు లేకుండా చెట్లను నరికివేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్వచ్ఛ కార్యకర్తలు సోమవారం కలెక్టరేట్లో జిల్లా అధికారులకు వినతిపత్రం అందచేశారు. స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తలు చల్లపల్లితోపాటు పెదకళ్లేపల్లి రోడ్డులోని శివరామపురం వద్ద 2017లో నాటి పెంచిన చెట్లను ఎటువంటి అనుమతులు లేకుండా ఇటీవల నరికివేశారని చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనుమతులు లేకుండా డ్రైన్లలో పిల్లర్లు వేస్తూ చేపడుతున్న వంతెన నిర్మాణాలను అడ్డుకుని మురుగునీటి పారుదలకు ఇబ్బందులు లేకుండా చేయాలని రైతులు విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛ కార్యకర్తలు ప్రాతూరి శాస్త్రి, సజ్జా ప్రసాద్, వేముల శ్రీనివాస్ లు వినతిపత్రం అందించిన వారిలో ఉన్నారు.

# 96 మంది రైతులకు రూ.13లక్షల రాయితీపై యంత్ర పరికరాలు పంపిణీ

### ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఘంటసాల లో రైతాంగానికి 50% రాయితీపై యంత్ర పరికరాలు అందించడం అభినందనీయమని స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. మంగళవారం ఘంటసాలలో కృషి విజ్ఞాన కేంద్రం ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ, మండల వ్యవసాయ శాఖ అధికారి కే మురళీకృష్ణ ఆధ్వర్యంలో రైతులకు రాయితీపై యంత్ర పరికరాల పంపిణీ చేశారు. మండలంలో వివిధ గ్రామాలకు చెందిన 96 మంది రైతులకు రూ.13,03,069లు సబ్సిడీతో ట్రాక్టర్లు, రోటోవేటర్లు, పవర్ స్ప్రేయర్లు, బ్యాటరీ స్ప్రేయర్లు, బుష్ కట్టర్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్న రైతన్నలకు రాష్ట్ర ప్రభుత్వం విశేష ప్రోత్సాహం అందిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్లో రూ.43 వేల కోట్ల బడ్జెట్టును వ్యవసాయానికి కేటాయించిందన్నారు. బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ అమలులో భాగంగా ప్రకటించిన అన్నదాత సుఖీభవ పథకం అమలు కోసం రూ.6,300 కోట్లు కేటాయించారన్నారు. గత ప్రభుత్వం రైతులకు పెండింగ్ పెట్టిన ధాన్యం సొమ్ము బకాయి రూ.16 వేల కోట్లను కూటమి ప్రభుత్వం చెల్లించినట్లు తెలిపారు. దీంతోపాటు అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే లక్ష్యానికి అనుగుణంగా రూ.పదకొండు వేల కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేసి 24 గంటల్లో రైతుల బ్యాంక్ ఖాతాలకు సొమ్ము జమ చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. అకాల వర్షాల నేపథ్యంలో తేమ శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం 24 శాతానికి పెంచినట్లు తెలిపారు. రైతులు ప్రభుత్వ సబ్సిడీ ప్రోత్సాహం సద్వినియోగం చేసుకుని ఆర్థిక పరిపుష్టి సాధించాలని కోరారు. టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, మండల ప్రధాన కార్యదర్శి పరిశే చలపతిరావు, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, డీసీ చైర్మన్ అయినంపూడి భానుప్రకాష్, కృష్ణా మిల్క్ యూనియన్ డైరెక్టర్ వేమూరి సాయి వెంకటరమణ, అభ్యుదయ రైతు ఉప్పల ప్రసాద్, ప్రముఖులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, వేమూరి రత్నగిరి రావు, ఎంపీటీసీలు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), సిద్దినేని కుమార్ రాజా, అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా కెయూ ఫార్మసీ కళాశాల ఫేర్ వెల్ డే





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణా విశ్వవిద్యాలయం ఫార్మసీ కళాశాల నాల్గవ సంవత్సర బి. ఫార్మసీ విద్యార్థులకు మూడవ సంవత్సరం విద్యార్థులు ఫేర్ వెల్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న యూనివర్సిటీ ఉపకులపతి వర్యులు కె. రాంజీ మాట్లాడుతూ నాల్గవ సంవత్సరం పూర్తి చేసుకొన్న విద్యార్థులు అందరూ ప్రాంగాణ ఎంపికలలో హెటిరో, దివిస్, ఎం. ఎస్. ఎన్ లాంటి ఫార్మా కంపెనీ లందు ఉద్యోగాలు సాధించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు తమ తమ ఉద్యోగాలయందు ఉన్నతంగా రాణించి యూనివర్సిటీ కీ పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. కొత్త ఫార్మసీ కళాశాల భవనము అన్ని రకాల సౌకర్యాలతో త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. త్వరలో రక్షణ రంగ భాగస్వామ్యంతో ఫార్మసీలో డిప్లొమా కోర్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఫార్మసీ కళాశాల పటిష్టతకు తమవంతు సహకారం అందిస్తామన్నారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఎన్. ఉష మాట్లాడుతూ అందరు క్యాంపస్ ప్లేస్ మెంట్స్ లో ఉద్యోగాలు పొందటం అభినందనీయమన్నారు. అందరు అన్నీ విషయాలలో స్వంతంగా నిర్ణయాలు తీసుకుంటూ ధైర్యంగా ముందుకు సాగాలన్నారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ పి. రాంబాబు మాట్లాడుతూ బి. ఫార్మసీ పూర్తి చేస్కో బోతున్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమం లో ఫార్మసీ కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులను దగా చేస్తున్న కూటమి ప్రభుత్వం

### తువ్వ కాలువ గండ్లు పనులను తక్షణమే పూర్తి చేయాలి......

### వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు



**జగ్గయ్యపేట మే 5 మేజర్ న్యూస్ :** వత్సవాయి మండల పరిధిలో ఆలూరు పాడు, వేమవరం, పెనుగంచిప్రోలు మండలం పరిధిలో ఉన్న ముచ్చింతాల, అనిగండ్లపాడు, గుమ్మడిదూరు, వెల్దుర్తిపాడు గ్రామాల పరిధిలో ఉన్న తువ్వ కాలవ అక్టోబర్ నెలలో వచ్చిన వరదలకు కోతకు గురై 45 చోట్ల గండి పడి పొలాలపై ఇసుక మేట వేసిన సంగతి తెలిసినదే, ఈ గండ్లు అన్ని పూర్తి చేయాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక వైఎస్ఆర్ సీపీ నాయకులతో కలిసి తువ్వకాలువ నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పరిశీ లించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 6 నెలలు గడుస్తున్నా కానీ ఇప్పటివ రకు ఒక్క గండి కూడా పూడ్చలేదు. రైతులు పైన చిత్తశుద్ధి లేని ప్రభుత్వం, ఇసుక మట్టి రవాణా పై ఉన్న దృష్టి రైతులకు పొలాల్లో ఇసుక మేటలు తొలగించే దానిపై లేదు.ఒకపక్క రైతులకి ధాన్యానికి సరైన గిట్టుబాటు ధరలు లేక నానా అవస్థలు పడుతుంటే మరో పక్కన ఈ గండ్లు పూడ్చకూడ నీరు అందించకపోవడం తీవ్ర మనోభావానికి గురవుతున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున గతంలో కలెక్టర్కి రైతులు తమ పొలాలలో ఉన్న ఇసుక మేటలు తొలగించకకు అవకాశం కల్పించండి అని చెప్పిన ఇంతవరకు ఎక్కడ కూడా ఆ ఉసే కనిపించలేదు.ఈ గండ్లు పూడ్చకపోతే పొలాలకు నీరు అందదు నీరు వృధాగా పోతుంది.తువ్వకాలవ గండ్లు విషయం లో ఈ ప్రభుత్వం 1 కోటి 60 లక్షలు ఎస్టిమేషన్ వేసిన కూడ ఇంతవరకు పనులు మొదలుపెట్టలేదు. అదేవిధంగా ఇసుక మేటలు వేసిన పొలాలకు ఎకరానికి 50,000 నష్టపరిహారం అందించాలి. ఇప్పుడు రబీకి నీళ్ల అందక పొలాలు ఇసుకమేటలతో నిండిపోవడం వల్ల రైతులు వ్యవసాయం చేసుకోవడానికి వీలు కుదరక ఆశలు వదులుకున్నారు. ఖరీఫ్ దృష్టి ఉంచుకొని ఇప్పుడైనా తువ్వకాలువ గండ్లు పనులు మొదలుపెట్టి పూర్తిస్థాయిలో తక్షణమే పూర్తి చేసి రైతులకు నీరు అందే విధంగా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షులు మార్కపుడి గాంధీ, జిల్లా రైతు విభాగ అధ్యక్షులు ఏలూరి శివాజీ, జిల్లా కార్యదర్శి చల్లా వైకుంఠరావు, మండల పార్టీ అధ్యక్షులు పొన్నం కోటేశ్వరరావు, గుత్తా శంకర్ రావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణకు చర్యలు





## కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే.బాలాజీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** విరివిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఆయన కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి వివిధ శాఖల అధికారులతో మొక్కల పంపిణీకి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భావితరాల కోసం పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, విరివిగా మొక్కలను నాటి వాటిని పరిరక్షించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు, వ్యక్తిగత గృహాలకు మొక్కలను ఉచితంగా పంపిణీ చేసేందుకు మచిలీపట్నం నగరంలో చిన్నాపురం డాక్టర్ గా ప్రసిద్ధి చెందిన డాక్టర్ లక్ష్మణ స్వామి ముందుకు వచ్చారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులకు సూచించారు. మచిలీపట్నం నగరానికి లక్ష మొక్కలను ఉచితంగా పంపిణీ చేసే లక్ష్యంగా పెట్టుకున్నానని, సమాజం నుంచి లబ్ధి పొందిన తను తిరిగి సమాజానికి ఎంతో కొంత మేలు చేయాలనే ఉద్దేశంతో ఈ ఉచిత మొక్కల పంపిణీ చేపట్టినట్లు డాక్టర్ లక్ష్మణ స్వామి కలెక్టర్కు వివరించారు. గత సంవత్సరం నుంచి ఇప్పటివరకు 62 వేల మొక్కలను పంపిణీ చేశామని, మరో 38 వేల మొక్కలను ఇచ్చేందుకు ముందుకు వచ్చానన్నారు. అదేవిధంగా త్వరలో 10 బస్సు స్టాప్ షెల్టర్లను నిర్మించేందుకు ప్రణాళిక చేసినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యమై చేస్తున్న ఈ ప్రయత్నాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ నేపథ్యంలో ఆయా మొక్కలను ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, కార్యాలయాలను గుర్తించాలని,ఎన్ని మొత్తంలో మొక్కలు అవసరమో డ్వామా పీడీకు జాబితా సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.కృష్ణా విశ్వవిద్యాలయానికి పదివేలకు పైగా మొక్కలను అందించాలని రిజిస్ట్రార్ కోరారు. కృషి విజ్ఞాన కేంద్రానికి వెయ్యి, ఎన్ డి ఆర్ ఎఫ్ కు 5 వేల మొక్కలు అవసరమని జాబితా ఇచ్చినట్లు డ్వామా పీడీ కలెక్టర్కు తెలిపారు. మచిలీపట్నం నగరంలో ఇంటింటికి కూడా మొక్కలను ఉచితంగా పంపిణీ చేస్తామని కావలసిన వారి గృహాలను వార్డుల వారీగా గుర్తించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. రానున్న జూలై నాటికి మొక్కలు నాటే ప్రక్రియ ప్రారంభం అవుతుందని, ఆ లోపుగా మొక్కల పంపిణీకి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జెడ్పి సీఈవో కన్నమనాయుడు, డ్వామా పీడీ ఎన్వీ శివ ప్రసాద్ యాదవ్, కృష్ణా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఉషా, జిల్లా అటవీ శాఖ అధికారిణి సునీత, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫణి దూర్జేటి, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జి రమేష్, దేవాదాయ, సాంఘిక సంక్షేమ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.


# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

## ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



**వత్సవాయి మే 5 మేజర్ న్యూస్:** మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 14 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 6,76, 048 రూపాయల చెక్కులను వత్సవాయి మండల ఆఫీస్‌లో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య లబ్ధిదారులకు తెదేపా నాయకులతో కలిసి అందజేయటం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ పేద ప్రజల వైద్య ఖర్చులకు సీఎం సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనతోనే సీఎం సహాయనిది నుండి ఆర్థిక భరోసాను కల్పించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వడ్లమూడి రాంబాబు పెద్ది రామారావు నెల్లూరు శ్రీనివాసరావు చిట్టూరి రమేష్ పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పెదపారుపూడి మండల నూతన ఎంపీడీఓగా సయ్యద్ సాధిక్



**పెదపారుపూడి మే 5 మేజర్ న్యూస్ :** పెదపారుపూడి మండలానికి నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా సయ్యద్ సాధిక్ సోమవారం విధులను చేపట్టారు. ఇంచార్జి ఎంపిడిఓ పి. మల్లేశ్వరి నుండి ఆయన ఛార్జ్ తీసుకున్నారు. బాపట్ల జిల్లా పర్చూరు మండల పరిషత్ లో పరిపాలనాధికారి గా పనిచేస్తున్న సాధిక్ ఇటీవల ఎంపిడిఓ గా పదోన్నతిని పొంది కృష్ణా జిల్లాకు కేటాయించబడగా ఖాళీగా ఉన్న పెదపారుపూడికి ఎంపిడిఓగా సాధిక్ నియమితులయ్యారు. ఛార్జ్ తీసుకున్న ఎంపిడిఓ ను డిప్యూటీ ఎంపిడిఓ వంగా శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతించి శుభాకాంక్షలు తెలిపారు.

# నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



## వేసవి దృష్ట్యా తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలి

## స్థానిక శాసనసభ్యులు వెనిగండ్ల రాముతో కలసి అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**గుడివాడ మేజర్ న్యూస్ :** గుడివాడ నియోజకవర్గ పరిధిలోని సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం ఆయన గుడివాడలోని మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో స్థానిక శాసన సభ్యులు వెనిగండ్ల రాము, మాజీ శాసనసభ్యులు రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు తదితరులతో కలిసి గుడివాడ నియోజకవర్గ పరిధిలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సమావేశంలో ప్రధానంగా తాగునీటి సమస్య, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఇరిగేషన్, డ్రైనేజీ, వ్యవసాయం, ఉద్యాన, పశుసంవర్ధక, రహదారులు భవనాలు, పీఎం సూర్యఘర్, ఇళ్ల నిర్మాణాలు తదితర అంశాలపై వారు చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధనియాల పేటతో పాటు నియోజకవర్గంలోని ఇతర ప్రాంతాలలో తాగునీటి సమస్య అధికంగా ఉందని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట్ల ట్యాంకర్ల ద్వారా తాగునీటిని అందించాలని సూచిస్తూ తాగునీటి సమస్యపై ఎలాంటి ఫిర్యాదులు రాకూడదన్నారు. గుడివాడ టిడ్కో గృహ సముదాయాలకు తాగునీటి సమస్య ఉందని స్థానిక శాసనసభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఆ సమస్యపై కలెక్టర్ అధికారులను ఆరా తీశారు. అవసరమైన నీటి సరఫరాకు తగిన నీటివనరు లేకపోవడంతో సమస్య తలెత్తినట్లు అధికారులు వివరించారు. తాగునీటి కోసం కాకుండా ఇతర అవసరాలకు వాడుకునేందుకు ప్రస్తుతం బోరుబావుల నుండి ఓవర్ హెడ్ ట్యాంకు ద్వారా సరఫరా చేయాలని, అక్కడ ఉన్న సంపు ద్వారా తాగునీటిని అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. నందివాడ, గుడ్లవల్లేరు మండలాల్లో కూడా తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు అధికారులకు సూచించారు. విపత్తుల సమయంలో రైతులు తమ పంటకు నష్టపరిహారం పొందేందుకు వీలుగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద అర్హత కలిగిన రైతులందరూ ప్రీమియం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంకుల నుండి పంట రుణం పొందిన వారికి వారి రుణం నుంచి ప్రీమియం చెల్లించబడుతుందని, పంట రుణం తీసుకోని రైతుల నుంచి ప్రీమియం చెల్లించే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా వినియోగదారులు కోరుకునే ధాన్యం రకాలను సాగు చేసే విధంగా గ్రామ సభల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆక్వాజోన్లో ఉన్న ప్రతి రైతుకూ ప్రభుత్వ రాయితీలు అందే విధంగా చూడాలన్నారు. ఆయిల్ పామ్ సాగు వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని, సాగుకు కేంద్ర ప్రభుత్వం ఎన్నో రాయితీలను అందిస్తూ పూర్తి సహకారం అందిస్తోందని, ఆ దిశగా రైతులను ప్రోత్సహించాలన్నారు. ప్రస్తుతం గుడివాడ, గుడ్లవల్లేరు మండలాల్లో కొంతమంది రైతులను గుర్తించామని, వారికి ఇప్పటికే అవగాహన కల్పించినట్లు సంబంధిత అధికారులు కలెక్టర్కు వివరించారు. గుడివాడ నియోజకవర్గంలో గృహ నిర్మాణ పనుల పురోగతిపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. సిమెంటు, ఇనుము, ఇసుక వంటి సామాగ్రి సమృద్ధిగా అందుబాటులో ఉన్నప్పటికీ ఎందుకు ముందుకు సాగడం లేదని అధికారులను ప్రశ్నించారు. శ్లాబు స్థాయి వరకు వచ్చిన నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసి, మొదలుకాని నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలని సూచించారు.విద్యుత్ వినియోగదారులు తమ విద్యుత్ బిల్లుల ఖర్చులను తగ్గించుకునేందుకు పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కేంద్ర ప్రభుత్వ పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకునేలా విస్తృత అవగాహన పరచాలని సూచించారు.శాసనసభ్యులు వెనిగండ్ల రాము మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో సంభవించిన వరదల కారణంగా కాలువల్లో పూడిక తీత పనులు, తూడు, గుర్రపుడెక్క తొలగింపు పనులను చేపట్టిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని కోరారు. నందివాడ, గుడివాడ మండలాల్లో చాలామందికి ఉపాధి హామీ పని(జాబు) కార్డులు మంజూరు కాలేదని, కానీ ఇతర దేశాలకు వెళ్లి ఉంటున్న వారి పేర్లు మాత్రం ఇంకా కొనసాగుతున్నాయని దీనిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. దీనిపై విచారణ చేపట్టి స్థానికంగా నివాసం లేని వారిని గుర్తించాలని, గ్రామ సభ ద్వారా తీర్మానం చేసి పేర్లు తొలగించాలని కలెక్టర్ సూచించారు. సిద్ధాంతం, చౌటపల్లి గ్రామాల రహదారులు బాగా దెబ్బతిన్నాయని, గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం ద్వారా వాటికి మరమ్మతులు చేపట్టాలని రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరావు కోరారు. ఈ సమావేశంలో గుడివాడ ఆర్డిఓ జి బాలసుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్, గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటి వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నటరాజన్, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి చిన్న నరసింహులు, తదితర శాఖల అధికారులు, హౌసింగ్ డీఈ రామోజీ నాయక్, ఏపీ ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ పార్థసారథి, కూటమి నాయకులు దిండ్యాల రాంబాబు, బూరగడ్డ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మీకోసం ఫిర్యాదులపై విచారణ జరిపి చట్టపరిధిలో న్యాయమందిస్తాం

### జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మీకోసం కార్యక్రమానికి సమస్యలతో వచ్చిన ప్రజల వద్ద నుండి స్వయంగా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ, సమస్య ఏదైనా చట్ట పరిధిలో పూర్తిస్థాయి విచారణ జరిపి, పరిష్కారం అందించడానికి కృష్ణా జిల్లా పోలీస్ శాఖ ఎల్లవేళల సంసిద్ధంగా ఉంటుందని, సమస్య గూర్చి దిగులు పడకుండా ధైర్యంగా వచ్చి ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు అన్నారు. సోమవారం మీకోసం కార్యక్రమంలో భాగంగా జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజల వద్ద నుండి జిల్లా ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి,వారి ఫిర్యాదును సానుకూలంగా విని, నిర్ణీత సమయం లోపల చట్టపరిధిలో పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## ప్రతి సమస్యకు శాశ్వతమైన పరిష్కారం అందించాలి

### వీఎంసీ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ చంద్రశేఖర్



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగర పాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ చంద్రశేఖర్ సోమవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్లో సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను అధికారులతో నిర్వహించారు ఈ సందర్భంగా ఇంచార్జి కమిషనర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను వేగంగా, సమర్థవంతంగా పరిష్కరించడం నగరపాలక సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఫిర్యాదులపై వెంటనే స్పందించడంతో పాటు, వాటికి శాశ్వత పరిష్కారం కనుగొనడంపై అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 9 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళిక సంబంధించినవి 4, ఇంజనీరింగ్ 3, రెవెన్యూ సంబంధించినవి 1, ఉద్యానవనం 1 మొత్తం కలిపి 9 ఫిర్యాదులను అందుకున్నారు అధికారులు. ఈ కార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి సృజన, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, పి సత్యకుమారి, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల్ కృష్ణ నాయక్, రీజినల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఏపీ టీచర్స్ ఫెడరేషన్ నిరసన




**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పాఠశాల విద్యా వ్యవస్థలో జరుగుతున్న రి ఆర్గనైజేషన్ ప్రక్రియలో ఉన్న కొన్ని అసమానతలను తొలగించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద అవనిగడ్డ జోనల్ కన్వీనర్ చీర్ల నాగప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో పలువురు యూనియన్ నాయకులు పాల్గొని నినాదాలు చేశారు. అనంతరం తహసిల్దార్ నాగమల్లేశ్వరరావుకు మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి సాంబశివరావు, ఉపాధ్యక్షుడు నాగరాజు, రాష్ట్ర కౌన్సిలర్ వెంకటేశ్వరరావు, మాజీ కార్యదర్శి గిరిధర్ సుబ్బారావు, కృత్తివెన్ను మండల శాఖ కార్యదర్శి శేషగిరి, కార్యకర్తలు రమణ, మాధవరావు, కోటేశ్వరరావు, రోహిణి కుమార్, ధర్మ జ్ఞాని, లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 81ఫిర్యాదులు







**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో ఎన్.టీ.ఆర్.జిల్లా ఇన్ చార్జ్ పోలీస్ కమిషనర్ సర్వ శ్రేష్ఠ త్రిపాఠి, ఆదేశాలు మేరకు డి.సి.పి. ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి, "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించి బాధితులు నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 81 ఫిర్యాదులపై భాదితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడమైనది. సోమవారం అందిన ఫిర్యాదుల్లో భూవివాదాలకు, ఆస్తి వివాధాలకు, నగదు లావాదేవీలకు సంబంధించినవి 48, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 04, మహిళా సంబంధిత నేరలకు సంబంధించి 07, దొంగతనాలకు సంబంధించినవి 09, కొట్లాటకు సంబంధించినవి 06, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలకు, సంఘటనలకు సంబంధించినవి 07, మొత్తం 81 ఫిర్యాదులును స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఏ.బి.టి.ఎస్.ఉదయా రాణి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదులు పరిష్కరించుటలో సహకారాన్ని అందించారు.

# విక్కుర్తిని సన్మానించిన ఐకాన్ సంస్థ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ పారిశ్రామికవేత్త, విక్కుర్తి వీర రాఘవయ్య ఫౌండేషన్ చైర్మన్, వితరణశీలి, అవనిగడ్డ నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న విక్కుర్తి వెంకట శ్రీనివాసరావును ఐకాన్ సంస్థ ప్రతినిధులు ప్రత్యేకంగా సన్మానించారు. సోమవారం హైదరాబాదులో విశ్రాంత చీఫ్ ఇంజనీర్ పసుపులేటి శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో శ్రీనివాసరావు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ హైకోర్టు జడ్జి జస్టిస్ భవానీ ప్రసాద్, విశ్రాంత ఐపీఎస్ అధికారి జె ప్రభాకరరావు, చరిత్ర సంపుటిత సంపాదకులు చిల్లగట్టు శ్రీకాంత్ లు మాట్లాడుతూ అవనిగడ్డ నియోజకవర్గంలో విక్కుర్తి శ్రీనివాస్ సేవలను కొనియాడారు. గత సంవత్సర కాలం పాటు విక్కుర్తి శ్రీనివాస్ నియోజవర్గంలో చేసిన సేవలు వీడియో ప్రదర్శనకు వీక్షకుల నుంచి విశేష స్పందన లభించింది.ఐకాన్ సంస్థ హైదరాబాదులో నిర్వహించిన విక్కుర్తి శ్రీనివాస్ అభినందన సభ అధ్యంతము ఆహ్లాదకరంగా సాగింది. అవనిగడ్డ కు చెందిన విక్కుర్తి శ్రీనివాస్ ను ప్రముఖ ఐకాన్ సంస్థ హైదరాబాదులో గౌరవించడం పట్ల అవనిగడ్డ నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బడే విశ్వేశ్వరరావు, కె.వి శ్రీధర్, మత్తి శ్రీనివాస్, ఏ చైతన్య, సింహాద్రి రాధాకృష్ణ, ఆర్టీసీ శ్రీనివాస్, మిరియాల బాబు, ఎన్ మహేష్, రాయల్, సిహెచ్ రామకృష్ణ, అశోక్ గాంధీ, కే రామకృష్ణ, కిషోర్, కాగితాల వెంకటేశ్వరరావు, బడే వెంకటేశ్వరరావు, పిరాటి బాలకృష్ణ, సిద్ధినేని గోపీచంద్, ముళ్ళపూడి వెంకటరత్నం, అడపాల లక్ష్మణ్, బొప్పన మోహన్, జి శ్రీనివాస్ పెద్ద బుజ్జి, యలవర్తి శివ, ఎన్ భాస్కర్, బడే గోపి, బండే శ్రీనివాస్, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పార్కులో జనాన్ని ఉంచి గేటు తాళం వేసిన వాచ్‌మెన్



**జగ్గయ్యపేట మే 05 మేజర్ న్యూస్ :** పట్టణంలోని బస్టాండ్ సమీపంలోని పార్కులోకి వేసవిలో సేదదీరడానికి పట్టణ ప్రజలు వస్తుంటారు.వేసవి సెలవులు కావడంతో పిల్లలు కూడా వినోదం కోసం వస్తుంటారు.ఆదివారం సాయంత్రం పార్కు మూసివేసే సమయానికి అందరూ బయటకు వెళ్ళడానికి బస్టాండ్ వైపు ఉన్న గేట్ వద్దకు చేరుకున్నారు.అయితే అప్పటికే తప్ప తాగి ఉన్న స్థితిలో ఉన్న వాచ్ మన్ కొండా గేట్ కు తాళం వేసాడు.తాళం తీయనని మొండికేశాడు. నా ఇష్టం అంటూ అక్కడున్న వారితో ఇష్టానుసారంగా మాట్లాడాడు.దీంతో చేసేది లేక అందరూ తూర్పు గేట్ నుండి బయటకు వచ్చారు.ఈ విషయాన్ని సోమవారం మున్సిపల్ కమీషనర్ రామ్మోహన్ రావు దృష్టికి బాధితులు తీసుక వెళ్లారు.తగిన చర్యలు తీసుకుంటానని కమీషనర్ స్పందించారు.

## మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, జరిమానా

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** భవానిపురం పోలీసు స్టేషన్ పరిదిలో ఫిర్యాది తన మానువరాళ్లతో కలిసి జీవిస్తున్నట్లు, ఫిర్యాది కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు ఈ క్రమంలో ది.13.06.2020 తేదీన ఫిర్యాది పెద్ద మానువరాలు అయిన బాలిక (8) ఆడుకుంటానికి బయటకు వెళ్ళి ఎంతకూ రాకపోవడంతో చుట్టుపక్కల వెతుకుతున్న సమయంలో భవానిపురం ఔట్ ఎజెన్సీ సమీపంలోని ఒక పాడుబడిన ఇంటిలో ఫిర్యాది ఇంటి సమీపంలో నివసించే మట్టి సుబ్బారావు (60) అనే వ్యక్తి సదరు బాలికను స్పృహ తప్పేలా చేసి తన ఫ్యాంట్ తీసి బాలికతో అసభ్యకరంగా ప్రవర్తిస్తుండగా ఫిర్యాది చూసి గట్టిగా అరిచినట్లు వెంటనే అక్కడ నుండి అతను పారిపోయినట్లు, బాలికను ఇంటికి తీసుకువెళ్లి స్పృహలోకి వచ్చిన తరువాత భవానిపురం పోలీసు స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయగా భవానిపురం పోలీసు వారు కేసు నమోదు చేసి ధర్యాప్తు ప్రారంభించారు.



## ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన నాయి బ్రాహ్మణులు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మోపిదేవిసుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో వంశపారంపర్య క్షురకులగా పని చేస్తున్న నాయి బ్రాహ్మణులకు 25 వేల వేతనం పెంచినందుకు ప్రభుత్వానికి నాయి బ్రాహ్మణులు ధన్యవాదాలు తెలిపారు. సోమవారం స్థానిక కార్యాలయంలో శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నాయి బ్రాహ్మణులు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ, వేతనాల పెంపుకు కృషిచేసిన ఎంఎల్ఏ ని దుశ్శాలువా, పూల మాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిమ్మనపూడి సుబ్రహ్మణ్యేశ్వర రావు, బొడ్డపాటి వెంకటేశ్వరరావు, కొడాలి లక్ష్మణ్ రావు, అవనిగడ్డ రాంబ్రహ్మం, వెలిగారపు శివయ్య, మోపిదేవి వాసు బాబు, మోపిదేవి సుధీర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అవనిగడ్డలో అదనపుజిల్లా కోర్టు ఏర్పాటు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** గత కొంతకాలంగా అదనపు జిల్లా కోర్టు అవనిగడ్డలో ఏర్పాటు చేయాలని అవనిగడ్డ న్యాయవాదులు చేస్తున్న పోరాటం ఎట్టకేలకు ఫలితాన్ని ఇచ్చింది ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిజిస్టర్ (అడ్మినిస్ట్రేషన్) వారు వెంటనే మచిలీపట్నంలోని 6వ అదనపు జిల్లా కోర్టు ను అవనిగడ్డకు మార్పు చేసి కోర్టు ఫంక్షనింగ్ ప్రారంభించాలని ప్రొసీడింగ్స్ ఇచ్చారు ఎన్నో అడ్డంకులను ఎదుర్కొని అవనిగడ్డలో అదనపు జిల్లా కోర్టు ఏర్పాటుకు కృషిచేసిన న్యాయవాదులకు, సహకరించిన వారందరికీ నియోజవర్గ ప్రజలందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు.

# ఫోరెన్సిక్ ఎవిడెన్స్‌లను సేకరించడం, భద్రపరచడంపై ప్రత్యేక నిపుణులచే వర్క్ షాప్





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నేరం చేసిన నింధితులు ఎట్టి పరిస్థితులలో తప్పించుకోకూడదు అని నేరం చేసిన వారికి తప్పకుండా శిక్షపడేలా చూడాలి అంటే నేరస్థుడు నేరస్థలంలో వదిలిన భౌతిక సాక్ష్యాధారాలను సేకరించు విధానంపై, ధర్యాప్తు చేయు విధానంలో అధునాతన టెక్నాలజీ సహాయంతో సాక్ష్యాలను సేకరించు విధానాలపై మంచి నైపుణ్యం కలిగి ఉండాలనే సదుద్దేశంతో రాష్ట్ర డి.జి.పి.హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఫోరెన్సిక్ వీక్ ఆంధ్రపదేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో సోమవారం ఎన్.టి.ఆర్.జిల్లా ఇన్ చార్జ్ పోలీసు కమిషనర్సర్వశ్రేష్ఠ త్రిపాటి సూచనలతో అడ్మిన్ డి.సి.పి. కె.జి.వి.సరిత ఆద్వర్యంలో పోలీసు కమిషనర్ వారి కార్యలయంలో పోలీసు కమిషనరేట్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రముఖ నిపుణులచే ఫోరెన్సిక్ ఎవిడెన్స్ మ్యానేజ్మెంట్ పై శిక్షణ ఇవ్వడం జరిగింది.







ఈ క్రమంలో నేర స్థలంలో నార్కోటిక్స్, మత్తుపధార్థాలు, వివిధ రకాల విషాలను, టాక్సికాలజీ, సైబర్ నేరాలు, ఆడియో వీడియో, వివిధ పత్రాలు, భౌతిక సాక్ష్యాధారాలు, డి.ఎన్.ఏ., రక్త నామూనాలు, మానవ అవయవాలకు సంబందించిన వాటిని ఏవిధంగా సేకరించాలి, ఏ విధంగా వాటిని ప్యాకింగ్ చేయాలి, ఏ విధంగా భద్రపరిచి ఏ విధమైన ప్రశ్నలతోకూడిన లెటర్ ఇవ్వాలి మొదలగు అంశాలపై ప్రముఖ నిపుణులైన అధ్యాపకులు ఆడిషనల్ డైరెక్టర్లుబి.ఫణిభూషణ్,ఎ.వంశీ కృష్ణ, కె.ఎన్.స్వామి,బి.శివ ప్రసాద్,ఎస్.వి.బాల సుబ్రమణ్యం పైన తెలిపిన అంశాల గురించి క్షుణ్ణంగా వివరించడంతోపాటు అధికారుల అడిగిన అనుమానాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. కె.జి.వి.సరిత, క్రైమ్ డి.సి.పి.తిరుమలేశ్వర రెడ్డి, క్రైమ్ ఏ.డి.సి.పి. ఎం.రాజారావు, ప్రముఖ నిపుణులైన అధ్యాపకులు అస్సిస్టెంట్ డైరెక్టర్లు బి.ఫణిభూషణ్,ఎ.వంశీ కృష్ణ,కె.ఎన్.స్వామి,బి.శివ ప్రసాద్,ఎస్.వి.బాల సుబ్రమణ్యం, అస్సిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్బి.కృష్ణ కిశోర్, వి.ఎల్.వి.హిమబిందు,ఎం.డి.సిద్దిక్ అహ్మద్, డాక్టర్లు డా. బి.అవినాష్, డా. రాజ్ కుమార్, డా. జయప్రకాష్, డా. జె తనుజా, డా. నిహిత, ఏ.సి.పి.లు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐ.లు, సిబ్బంది పాల్గొన్నారు.





# జనసేన వాలంటీర్లకు సభ్యత్వ కిట్లు పంపిణీ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గం లోని జనసేన పార్టీ క్రియా వాలంటీర్లకు యువ నాయకులు మండలి వెంకట్రామ్ సోమవారం సాయంత్రం క్రియాశీలక సభ్యత్వ కిట్లు అందచేసారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, జనసేన పార్టీ కేంద్ర కార్యాలయ సిబ్బంది సభ్యత్వ నమోదు చేసిన క్రియా వాలంటీర్లకు కిట్లను అందచేశారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ మాట్లాడుతూ క్రియా వాలంటీర్లు బాధ్యతగా ప్రతీ జనసైనికుడికి, వీర మహిళకు కిట్లను అందచేయాలని కోరారు. జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక సందేశాన్ని ప్రతి ఒక్క జనసైనికునికి అందచేయాలని కోరారు. కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర మత్స్యకార విభాగం నాయకులు లంకే యుగంధర్, జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, మోపిదేవి మండల అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్, నియోజకవర్గ ఐటీ కో ఆర్డినేటర్ సూదాని నందగోపాల్, పార్టీ నాయకులు బండ్రెడ్డి హరి, బాదర్ల లోలాక్షు నాయుడు, సిద్ధినేని అశోక్ నాయుడు, కమతం నరేష్, బచ్చు కృష్ణకుమారి, క్రియా వాలంటీర్లు పాల్గొన్నారు.

# రెండు నూతన రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

### వెంకటాపురం - పెదకళ్ళేపల్లి రోడ్డుకు రూ.2.60 కోట్లు

### కొత్తపేట-మోదుమూడి రోడ్డుకు రూ.55లక్షలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో రెండు నూతన రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. సోమవారం స్థానిక కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నాబార్డ్ - ఆర్ఐడీఎఫ్ నిధుల నుంచి నియోజకవర్గంలో రెండు నూతన రోడ్లు మంజూరైనట్లు తెలిపారు. మోపిదేవి మండలం వెంకటాపురం నుంచి పెదకళ్ళేపల్లి వరకూ నూతన బీటీ రోడ్డు నిర్మాణానికి ఆర్ఐడీఎఫ్ రుణం రూ.కోటీ 73 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.87 లక్షలు కలిపి రూ.రెండు కోట్ల అరవై లక్షలు, అవనిగడ్డ మండలం కొత్తపేట నుంచి మోదుమూడి బ్రిడ్జి వరకు నూతన బీటీ రోడ్డు నిర్మాణానికి ఆర్ఐడీఎఫ్ రుణం రూ.37 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.18 లక్షలు కలిపి రూ.55 లక్షలు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ వివరించారు.

# ఆత్మహత్యకు పాల్పడిన మహిళ చికిత్స పొందుతూ మృతి

**తోట్లవల్లూరు మే 5 మేజర్ న్యూస్ :** కుటుంబ సమస్యలు, అనారోగ్యంతో బాధపడుతున్న మహిళ ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తోట్లవల్లూరు ఎస్సై సిహెచ్. అవినాష్ తెలిపారు. ఆయన అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఐలూరు గ్రామానికి చెందిన లోయ ఉషా కుమారి (33) అను ఆమె ఐలూరు గ్రామములో నివాసముంటూ, వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవిస్తున్నట్లు, వివాహమై 18 సంవత్సరములు అయినప్పటికి సంతానం కలగకపోవడం, చాలా కాలం గా కడుపు నొప్పితో బాధ పడుతూ ఉంది. ఈ నేపద్యంలో ఆమె మనస్తాపం చెంది గత నెల 30వ తేదీన మంచి నీళ్ళలో కలుపు మందు కలుపుకుని త్రాగిందని అది గమనించిన ఆమె భర్త శివరామకృష్ణ ఆమెను హూటాహూటిన విజయవాడ విజయ ఎమర్జెన్సీ హాస్పిటల్ కు తీసుకుని వెళ్ళగా అక్కడ చికిత్స పొందుతూ కలుపు మందు విష ప్రభావము వలన లోయ ఉషా కుమారి చనిపోయింది. మృతురాలి తల్లి కొణతం కోటేశ్వరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తోట్లవలూరు ఎస్సై అవినాష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 1156 కూచిపూడి నృత్య ప్రదర్శనలతో..

# గిన్నస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించిన బాల సరస్వతి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** కూచిపూడి నృత్యంలో 1156 ప్రదర్శనలు ఇవ్వడం ద్వారా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో స్థానం సంపాదించిన మోదుకూరి బాల సరస్వతిని విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి హృదయపూర్వకంగా అభినందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కూచిపూడి నృత్యంలో గత 12 సంవత్సరాలుగా శిక్షణ అభ్యసిస్తూ, అందులో ఇప్పటివరకు 1156 నృత్య ప్రదర్శనలు చేసి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో చోటు సంపాదించడం గర్వించదగ్గ విషయమని, ఆంధ్రప్రదేశ్ బాలరత్న అవార్డు, లెజెండ్ అవార్డు, నాట్య కళా రవళి, నాట్య మయూరి, నాట్య హంస నందిని, నృత్య తరంగిణి, నాట్య అమృత్యాంజలి, నాట్య కళా హంసిక, ఆజాద్ కా అమృత్ మహోత్సవ అవార్డు, నటరాజ్ అవార్డు లాంటి ఎన్నో అవార్డులు దక్కించుకున్న బాల సరస్వతి నీ స్ఫూర్తి తీసుకొని బాలికలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని అన్నారు. ఇలాంటి ప్రతిభావంతులైన యువతిని మన విజయవాడ నగరంలో కలిగి ఉండటం ఎంతో గర్వకారణమని మేయర్ తెలిపారు. ఆమె సాధించిన ఘనత భారతీయ సంప్రదాయ నృత్య కళకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకువచ్చిందని కొనియాడారు. బాల సరస్వతిని చూసి మరెందరో యువతులు నాట్యంలో, ఇతర సృజనాత్మక రంగాల్లో ప్రోత్సాహం పొందే అవకాశముందని పేర్కొన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ తరఫున ఆమెకు అన్ని విధాలా మద్దతుగా నిలుస్తామని, భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆశిస్తున్నామని మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో మోదుకూరి బాల సరస్వతి తల్లిదండ్రులు మోదుకూరి నాగేశ్వరరావు, భానుప్రియ పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మత కుల విద్వేషాలు రెచ్చగొడుతున్నారు





**విజయవాడ మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మత కుల విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తు విభజించి పాలించడానికి చూస్తున్నాయని లిబరేషన్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్ ఆరోపించారు.ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని రాజకీయ కక్షలకు ఉపయోగించుకుంటూ నిర్వీర్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ పోలీస్ స్టేషన్లకు డీఎస్పీలను తక్షణమే నియమించాలని డిమాండ్ చేస్తూ బహుజన సేన-ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో సోమవారం అలంకార్ ధర్నా చౌక్ లో మహా ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు మాజీ ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్, దళిత ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. అనంతరం విజయ్ కుమార్ మాట్లాడుతూ శ్రీచందు ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ చట్ట పరిరక్షణ కోసం ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. కూటమి ప్రభుత్వంలో దేశం రాష్ట్రంలో మత కుల విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని నీరుగారిచే విధంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహించారు. మైనార్టీ వర్గాలపై దేశ వ్యాప్తంగా దాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు.

మనువాదాన్ని మరల తీసుకువచ్చేందుకు కుట్రలు పన్నుతున్నారని అందుకు నిదర్శనం పవన్ కళ్యాణ్ సనాతన ధర్మానికి కట్టుబడి ఉన్నానని చెప్పడమేనన్నారు. పిఠాపురంలో దళితుల పట్ల వివక్ష చూపించిన పట్టించోలేదన్నారు. అనంతరంచందు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ పోలీస్ స్టేషన్లలో డీఎస్పీలను నియమించకుండా ఏడాదిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దీంతో దళితులకు అన్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బహుజనసేన నేతలు పాల్గొన్నారు.

# నేడు విద్యార్థులతో ప్రభుత్వ విప్ సౌమ్య విమాన ప్రయాణం

**పదవ తరగతి ఫలితాలు సాధించిన వారికి ఎమ్మెల్యే సౌమ్య సరికొత్త నాంది**

**ప్రతిభకు గౌరవంగా... ఆశయానికి ప్రేరణగా...**





**నందిగామ, మే 5, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన ఐదుగురు సాధారణ కుటుంబాల విద్యార్థులకు ఒక అరుదైన బహుమతిగా వారి జీవితంలోని మొదటి విమాన ప్రయాణాన్ని అందించనున్నారు. ఈరోజు ఉదయం గన్నవరం నుండి హైదరాబాద్ వరకు, ఈ చిన్నారులు సౌమ్యతో కలిసి విమానంలో ప్రయాణించబోతున్నారు. ఈ యాత్ర విద్యార్థుల కలలకు రెక్కలు తొడిగే తొలి అడుగు... ఆశయాలకు ఆకాశాన్ని పరిచయం చేసి ప్రేరణగా నిలవబోతుంది. నియోజకవర్గానికి ఆదర్శనీయ నేతగా వెలుగొందుతున్న తంగిరాల సౌమ్య తన గొప్ప మనసుతో, సరికొత్త ఆలోచనతో చిన్నారుల జీవితాల్లో చిరు మార్పునకు నాంది పలికారు.ఒక సాధారణ విద్యార్థి విమానాన్ని చూడడం అందమైన కల,అందులో ప్రయాణించడం కొందరికే సాధ్యమన్న భావనను సౌమ్య తిరగరాస్తున్నారు.ఇది కేవలం ఓ బహుమతి కాదు... ఇది భవిష్యత్తుకి నాంది! కలలకు రెక్కలు తొడగాలి"అనే ఆశయంతో టెన్త్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఐదుగురు విద్యార్థులకు విమానంలో ప్రయాణించే అవకాశం కల్పిస్తూ వారి జీవన గమనాన్ని స్ఫూర్తిదాయకంగా మార్చబోతున్నారు.విమానంలో ఎక్కించడమే కాదు.వారి హృదయాల్లో గొప్ప కలలను నాటుతున్నారు.వారి పాదాలకు ఆకాశాన్ని పరిచయం చేస్తున్నారు. అందులో ఎవరి పిల్లలు ఉన్నారో తెలీదు,ఆ ఐదుగురిలో ఎవరు ఓటేశారు అన్న ప్రశ్నే లేదు..అదే నిజమైన సేవా దృక్పథం.అదే ప్రజాప్రతినిధిగా ఉండటానికి అర్హత.ఈ చిన్న యాత్ర వారికి ఓ చిరస్మరణీయ అనుభవం మాత్రమే కాదు, జీవితాన్ని తీర్చిదిద్దే మలుపుగా మారబోతోంది.దశదిశల్ని మార్చే ఆశలకు... వెలుగు చూపే ప్రత్యేక ఉదయం తంగిరాల సౌమ్య ఇది పదవి బాధ్యతగా గానీ,లేక ప్రభుత్వ ఆదేశాల మేరకు గానీ చేయడం లేదు.ఇది ఆమె హృదయం చెప్పిన మాట ఆమె జీవితానుభవం తెలిపిన మార్గం,సాధారణ కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు ఈ రోజు ఆకాశాన్ని తాకబోతున్న ఈ విశేషం...

**మరెన్నో జీవితాల్లో గొప్ప కలలకు ప్రేరణ అవుతుంది... మరెన్నో తల్లిదండ్రుల ఆశలకు నూతన అర్థాన్ని ఇస్తుంది...**

మరెందరో పిల్లల్లో విజేతలు అవ్వాలనే స్ఫూర్తిని నాటుతుంది. తల్లిలా తపించే హృదయం,చెల్లెలిలా చలించని పట్టుదల,బిస్నేహితురాలిలా చెదరని అండ, మాతృత్వంతో నిండిన మార్గదర్శకత అవన్నీ కలిసి తంగిరాల సౌమ్య నాయకత్వాన్ని ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిపాయి.ఈ మార్పు ఒక్క రోజులో ఏర్పడింది కాదుఅది తంగిరాల సౌమ్య మదిలో జనించిన ఆలోచన ఆశయంగా మారిన ఆశ - కార్యరూపంలోకి వచ్చిన కల అని సౌమ్య అన్నారు.



## పదో తరగతి తప్పిన విద్యార్థులకు తరగతి క్లాసులు

**కంచికచర్ల మే 5 మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి తప్పిన విద్యార్థులకు క్లాసులు నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి సోమవారం తెలిపారు. అదేవిధంగా తోటి ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో మ్యాథ్స్, తెలుగు, ఇంగ్లీష్, సోషల్ సబ్జెక్టులను బోధించడం జరుగుతుందన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాల్సిందిగా ప్రధానోపాధ్యాయులు కోరారు.

## వేసవి శిక్షణలో విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్



**ఘంటసాల, మేజర్ న్యూస్:** కృష్ణా జిల్లా గ్రంథాల సంస్థ శాఖా గ్రంథాలయం ఘంటసాలలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్ చెప్పటం జరిగింది. అలాగే విద్యార్థిని విద్యార్థులకు స్కిప్పింగ్ పోటీలతో పాటు యోగా నేర్పించడం జరిగినది. ఈ యోగాతో మానసిక ప్రశాంతత ఉల్లాసం లభిస్తుందని గ్రంథాలయాధికారి ఎం శరత్ కుమార్ విద్యార్థులకు తెలియజేశారు.... పాఠకులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

## వేసవి శిబిరంలో విద్యార్థులకు క్యారమ్స్ నేర్పించడం



**ఘంటసాల, మేజర్ న్యూస్:** కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ శాఖ గ్రంథాలయం కొడాలి నందు వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు క్యారమ్స్, చెస్ పోటీలను నిర్వహించడం జరిగినది. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు స్వాతంత్ర సమరయోధుల యొక్క జీవిత చరిత్ర గూర్చి గ్రంథాలయ అధికారి ఎం సుబ్బారావు వివరించడం జరిగింది. పాఠకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.


**18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.**

ఇట్లు **ఎన్.వెంకట్,** ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999